JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । ఆదివారం 15-03-2026
Medchal - Malkajgiri । Sunday 15-03-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 288
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 288 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com



## ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం బంపరాఫర్

- వంద శాతం సబ్సిడీతో కొత్తగా మార్గదర్శకాలు



**జయభేరి, హైదరాబాద్ మార్చి 14 :**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాయు కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ హిత రవాణా వ్యవస్థను ప్రోత్సహించే దిశగా కార్యాచరణ అమలు చేస్తోంది. అందులో భాగంగా తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో 1.26 లక్షల ఆటో రిక్షాలను దశలవారీగా ఈవీలుగా మార్చడంపై ఫోకస్ చేసారు. అందులో భాగంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో నడుస్తున్న ఆటోలకు ఎలక్ట్రిక్ కిట్లను అమర్చేందుకు ప్రత్యేక పాలసీ రూపకల్పనపై కసరత్తు ప్రారంభించారు.

...మిగతాది 2 లో

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

- ప్రజల ఇళ్లను కాపాడుతామని హామీ
- మూసీ ప్రాజెక్టు ఖర్చులపై ప్రశ్నలు
- బీఆర్ఎస్ ప్రణాళిక ఏమిటి?



**జయభేరి, హైదరాబాద్ మార్చి 14 :**

తెలంగాణ ప్రభుత్వంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.16,000 కోట్లతో ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీ నది అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. ఇప్పటికే ఉప్పల్, నాగోల్ ప్రాంతాల్లో సుమారు 6 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తిచేశామని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం లక్షన్నర కోట్ల

...మిగతాది 2 లో

## మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం

- ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తాం.. అభివృద్ధి చేసి చూపిస్తాం
- గత ప్రభుత్వం నిధుల మళ్లింపే ఏజెన్సీ వెనుకబాటుకు కారణం
- నందిగరువు 'మాట – మంతి' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



# ప్రపంచంలోనే మహా నగరంగా హైదరాబాద్

- 2050 నాటికి భాగ్యనగరానికి 4 లక్షల కోట్ల ప్రణాళిక
- ప్రపంచంలోనే హైదరాబాద్ ఒక మహా నగరంగా అవతరిస్తోంది

**జయభేరి, హైదరాబాద్ మార్చి 14 :**

హైదరాబాద్ నగరం రూపురేఖలు మార్చేందుకు హెచ్ఎండీఏ అనేక రకాల ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలో మెట్రోను భారీగా విస్తరించాలని భావిస్తోంది. నగరం నడిబొడ్డున మూసీ నదిపై భారీగా వంతెనలు నిర్మించనున్నట్లు తెలిపింది. ఇవే కాకుండా నగరంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్కైవాక్లు, రోడ్ల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లు, బ్రిడ్జిలు సహా సమగ్ర అభివృద్ధికి సంబంధించి ప్లాన్లు రెడీ చేస్తోంది. ప్రపంచంలోనే హైదరాబాద్ ఒక మహా నగరంగా అవతరిస్తోంది. గత 10 ఏళ్లలో హైదరాబాద్ రూపురేఖలే మారిపోయాయి. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు శరవేగంగా విస్తరించిన హైదరాబాద్ మహా నగరం.. మరింతగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా.. ప్రపంచ దేశాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి వచ్చి ఉద్యోగం, ఉపాధి, విద్య వంటి అవసరాల కోసం జీవిస్తున్నారు. ఈ క్రమంలోనే భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వాలు.. హైదరాబాద్లో మౌలిక సదుపాయాలను కూడా అదే వేగంతో కల్పిస్తున్నాయి. అయినప్పటికీ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ నేపథ్యంలోనే రానున్న రోజుల్లో మరింత మంది ప్రజలు, వాహనాలు పెరిగిపోతాయనే అంచనాలతో ట్రాఫిక్ రద్దీని నిర్వహించేందుకు మౌలిక వసతులను సర్కార్ కల్పిస్తోంది. 2050 నాటికి హైదరాబాద్ మహా నగరాన్ని ఏ విధంగా మార్చాలి అనే దానిపై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సమగ్ర రవాణా వ్యవస్థపై కీలక ప్రణాళికను రెడీ చేసింది. 2050 నాటికి హైదరాబాద్ నగరంలో మెట్రో నెట్వర్క్ను ఏకంగా 556.6 కిలోమీటర్ల మేర విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం దాదాపు 70 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించి ఉండగా.. రెండో విడతలో భాగంగా మరో 150 కిలోమీటర్ల వరకు విస్తరించేందుకు అనుమతులు లభించాయి. ఇక మల్టీ మోడల్ ట్రాన్స్పోర్టు సిస్టమ్ (ఎంఎంటీఎస్) నెట్వర్క్ను 336.4 కిలోమీటర్ల వరకు పెంచాలని హెచ్ఎండీఏ చర్యలు చేపట్టింది. ఇక హైదరాబాద్ నగరంలో రోడ్ల నెట్వర్క్ను 19,352 కిలో

...మిగతాది 2 లో

## అడగడుగునా అడ్డంకులు.. ముందుకు సాగేదెలా..?

- బాధితుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు నేరుగా ముఖ్యమంత్రే హామీ
- 50 మీటర్ల బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలకు చట్టబద్ధంగా విలువ లేకపోయినా, మానవీయ కోణంలో ఇందిరమ్మ ఇళ్లు, ప్రత్యామ్నాయ స్థలాలు, ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం హామీ
- హైదరాబాద్ భవిష్యత్తుపై ఆయన ఇస్తున్న భరోసా..

**జయభేరి, హైదరాబాద్, మార్చి 14 :**

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చాలనే రేవంత్ రెడ్డి సర్కార్ సంకల్పంలో 'మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్' కీలకమైనది. అయితే, ప్రారంభం నుంచీ ఈ ప్రాజెక్టు విమర్శలు, రాజకీయ వివాదాలు, నిర్వాసితుల ఆందోళనల మధ్య నలిగిపోతోంది. ఈ నేపథ్యంలో, అపోహలను తొలగించి,

...మిగతాది 2 లో

# 'డిజిటల్ ఎకానమీ'గా మారేందుకు సహకరిస్తాం




- కీలక రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామిగా 'తెలంగాణ'
- ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు సాధ్యసాధ్యాలపై అధ్యయనం
- టాంజానియా ఉన్నత స్థాయి బృందం భేటీలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**జయభేరి, హైదరాబాద్ మార్చి 14 :**

డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింగ్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్మెంట్ తదితర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను సిద్ధం చేస్తామన్నారు. శనివారం

...మిగతాది 2 లో

## ఆర్టీసీ సమ్మె

...మిగతాది 5 లో



## శక్తివంతంగా మారుతున్న తెలంగాణ జాగృతి

- నిరాశ్రయులైన కుటుంబాల కోసం ఆమె ఏకంగా ఖమ్మం నడిబొడ్డున ఆమరణ నిరాహార దీక్ష
- కేసీఆర్, కేటీఆర్ వంటి అగ్రనేతలు ఇంకా వ్యూహాల్లో నిమగ్నమై ఉండగా, కవిత మాత్రం నేరుగా యాక్షన్ లోకి దిగడం బీఆర్ఎస్‌కు షాక్
- చట్టసభల్లో గొంతుక కంటే.. వీధుల్లో చేసే పోరాటమే బలంగా వినిపిస్తుంది

**జయభేరి, హైదరాబాద్, మార్చి 14 :**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక అనూహ్య మార్పు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రధాన నేతలు ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కొంత తడబడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. తాము ఇంకా

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రపంచంలోనే మహా నగరంగా..

మీటర్లకు విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో నగరంలో కొత్తగా 120 ఫుట్ ఓవర్ బ్రిడ్జ్లు, స్కైవాక్ల నిర్మాణానికి హెచ్ఎండీఏ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.ఇవే కాకుండా 34 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్వోబీలు), 16 రైల్ అండర్ బ్రిడ్జిలు (ఆర్యూబీలు), 8 ఎలివేటెడ్ రోడ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు హెచ్ఎండీఏ అధికారులు వెల్లడించారు. అదే సమయంలో హైదరాబాద్ నగరం మధ్య నుంచి వెళ్తున్న మూసీ నదిపై 29 బ్రిడ్జిలను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 2050 నాటికి ప్రత్యేక బస్ లైన్ల కోసం 48 కిలోమీటర్ల మేర రోడ్ కారిడార్లను గుర్తించినట్లు తెలిపారు. 7 అంతర్రాష్ట్ర బస్సు, ట్రక్ టెర్మినల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అయితే 2050 హైదరాబాద్ నగర సమగ్ర రవాణా వ్యవస్థ ప్రణాళిక కోసం రూ.4 లక్షల కోట్లు అవసరం అవుతాయని హెచ్ఎండీఏ అంచనాలు వేస్తోంది.

## ముందుకు సాగేదెలా..?

ప్రాజెక్టు పారదర్శకతను చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. 500 మంది నిపుణులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఈ ప్రాజెక్టు భవితవ్యాన్ని నిర్ణయించబోయే ఒక కీలక మలుపు. సాధారణంగా ఇలాంటి ప్రాజెక్టుల వివరణను అధికారులు లేదా కన్సల్టెంట్లు ఇస్తారు. కానీ మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎం స్వయంగా వివరణ ఇవ్వాలని నిర్ణయించుకోవడం వెనుక బలమైన రాజకీయ, పరిపాలనాపరమైన వ్యూహం ఉంది. బఫర్ జోన్ పరిధిలోని ఇళ్ల కూల్చివేతలు, నిర్వాసితులకు పరిహారం వంటి అంశాలపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. బాధితుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు నేరుగా ముఖ్యమంత్రే హామీ ఇస్తున్నారు అనే నమ్మకాన్ని కలిగించడం దీని ప్రధాన ఉద్దేశం. మూసీని లండన్లోని థేమ్స్ నది తరహాలో మారుస్తామన్న తన విజన్ను ప్రజల్లోకి నేరుగా తీసుకెళ్లడం ద్వారా, అభివృద్ధి నిరోధకులు ఎవరో ప్రజలే తేల్చుకోవాలనే సంకేతాన్ని ఆయన ఇవ్వనున్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. ప్రాజెక్టు పట్ల ప్రభుత్వానికి ఉన్న స్పష్టమైన రోడ్ మ్యాప్ను వారికి వివరించడం ద్వారా నిధుల సమీకరణను సులభతరం చేసుకోవడం మరో లక్ష్యం ముఖ్యమంత్రి తన ప్రజెంటేషన్లో ఐదు దశల్లో జరగబోయే అభివృద్ధిని వివరించనున్నారు. మొదటి దశలో చేపట్టబోయే పనులు, అందుకు అవసరమైన భూసేకరణ, రక్షణ గోడల నిర్మాణం గురించి క్లారిటీ ఇవ్వనున్నారు. 50 మీటర్ల బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలకు చట్టబద్ధంగా విలువ లేకపోయినా, మానవీయ కోణంలో ఇందిరమ్మ ఇళ్లు, ప్రత్యామ్నాయ స్థలాలు, ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం హామీ ఇవ్వనున్నారు. బాపూఘాట్ వద్ద రూ.400 కోట్లతో నిర్మించ తలపెట్టిన 'గాంధీ సరోవర్', నది ఇరువైపులా నిర్మించబోయే ఎకనామిక్ జోన్ల గురించి విడమర్చి చెప్పనున్నారు.ప్రాజెక్టుకు మోక్షం కలగడం అనేది ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది. మేధా పాట్కర్ వంటి సామాజిక కార్యకర్తలు ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరుతున్నారు. ప్రజెంటేషన్ తర్వాత నిర్వాసితుల అనుమానాలు పటాపంచలైతేనే క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం అవుతాయి. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానించారు. ఒకవేళ ప్రతిపక్షాలు సానుకూలంగా స్పందిస్తే ప్రాజెక్టుకు రాజకీయ అడ్డంకులు తొలగుతాయి. లేనిపక్షంలో ఇది కేవలం అధికార పక్ష 'షో'గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. కేవలం డిజైన్లు చూపడం కాకుండా, క్షేత్రస్థాయిలో పునరావాస పనులు ఏ మేరకు పకడ్బందీగా జరుగుతాయన్న దానిపైనే ప్రాజెక్టు విజయం ఆధారపడి ఉంటుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రజెంటేషన్ ద్వారా మూసీ ప్రాజెక్టును రాజకీయ వివాదం నుంచి అభివృద్ధి అజెండాగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది కేవలం ఒక ప్రసంగం కాదు, హైదరాబాద్ భవిష్యత్తుపై ఆయన ఇస్తున్న భరోసా. ఈ వివరణ ప్రజల్లోకి బలంగా వెళ్తే, దశాబ్దాల కాలంగా మురుగు కూపంగా మారిన మూసీకి నిజంగానే పునరుజ్జీవం లభించే అవకాశం ఉంది. ఈ ప్రెజెంటేషన్ ఒక రకంగా మూసీ ప్రాజెక్టుకు అగ్నిపరీక్ష వంటిదని చెప్పవచ్చు.

## తెలంగాణ జాగృతి

సమర్థవంతమైన ప్రతిపక్షంగా మారలేకపోతున్నాం అని గతంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అయితే, సరిగ్గా ఇక్కడే కల్వకుంట్ల కవిత తనదైన శైలిలో రాజకీయ దూకుడు పెంచారు. బీఆర్ఎస్ పార్టీ కంటే వేగంగా ఆమె క్షేత్రస్థాయి సమస్యలపై స్పందిస్తూ, ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల గ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేతపై కవిత చేసిన పోరాటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు కారణంవుతోంది. నిరాశ్రయులైన కుటుంబాల కోసం ఆమె ఏకంగా ఖమ్మం నడిబొడ్డున ఆమరణ నిరాహార దీక్షకు దిగడం, పోలీసుల నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడటం సోషల్ మీడియాలో వైరల్గా మారింది. బీఆర్ఎస్ కేడర్ అంతా స్తబ్దుగా ఉన్న తరుణంలో, ఆమె నేరుగా గ్రౌండ్ లెవల్లోకి వెళ్లి బాధితులకు భరోసా ఇవ్వడం ద్వారా అటు పార్టీ శ్రేణుల్లో, ఇటు ప్రజల్లో ఆమెపై సానుభూతి, మద్దతు పెరగడానికి కారణం అయింది. ఢిల్లీ లిక్కర్ కేసు నుండి విముక్తి పొందిన కవిత తెలంగాణ జాగృతి వేదికగా తన రాజకీయ పునరాగమనాన్ని అత్యంత శక్తివంతంగా చాటుకుంటున్నారు. తనను పార్టీ నుండి పంపేశారని చెబుతున్న ఆమె చేస్తున్న పోరాటాలు చూస్తుంటే.. బీఆర్ఎస్ చేయలేని పనిని ఆమె ఒంటిచేత్తో చేస్తున్నట్లు కనిపిస్తోంది. కేసీఆర్, కేటీఆర్ వంటి అగ్రనేతలు ఇంకా వ్యూహాల్లో నిమగ్నమై ఉండగా, కవిత మాత్రం నేరుగా యాక్షన్ లోకి దిగడం బీఆర్ఎస్కు షాక్ లాంటిదే. కవిత ఇప్పుడు తన 'తెలంగాణ ఉద్యమ కాలం' నాటి పంథాను మళ్లీ ఎంచుకున్నారు. అప్పట్లో జాగృతి ద్వారా ఎలాగైతే ప్రజలను సమీకరించారో, ఇప్పుడు కూడా అదే ఫార్ములాతో వెళ్తున్నారు. చట్టసభల్లో గొంతుక కంటే.. వీధుల్లో చేసే పోరాటమే బలంగా వినిపిస్తుంది అనే సిద్ధాంతాన్ని ఆమె పాటిస్తున్నారు. జగదీష్ రెడ్డి చెప్పినట్లుగా పార్టీ ఇంకా ప్రతిపక్ష పాత్రకు అలవాటు పడకపోవచ్చు కానీ, కవిత మాత్రం ఇప్పటికే ఆ పాత్రలో ఒదిగిపోయారు. ప్రజా సమస్యలపై ఆమె చూపిస్తున్న ఈ తెగువ, కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు ఆమెకు ప్రజల మద్దతును మరింత పెంచుతున్నాయి. భవిష్యత్తులో బీఆర్ఎస్ కేడర్ కూడా ఆమె నాయకత్వం వైపు మొగ్గు చూపినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. కేటీఆర్ కూడా వెంటనే.. ప్రెస్మీట్లు, సోషల్ మీడియా విమర్శలకే పరిమితం కాకుడా.. ప్రత్యక్షంగా రాజకీయ యుద్ధాలకు దిగాలన్న అభిప్రాయం బీఆర్ఎస్ క్యాడర్ లో వినిపిస్తోంది.

## 'డిజిటల్ ఎకానమీ'గా మారేందుకు..

డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్నత స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. 'తెలంగాణ - టాంజానియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. 'మీ సేవ' ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, 'వీ హబ్' మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహం, స్టార్టప్ ఎకోసిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక 'నాలెడ్జ్ పార్ట్నర్'గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నారు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి... తెలంగాణలోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 'డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం.

# ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ




ప్రస్తుతం భారత రాజకీయాల్లో 'శత్రువుకు శత్రువు మిత్రుడు' అనే సూత్రం విపక్షాల ఐక్యతకు దిక్సూచిగా మారింది. ఇండీ కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ, లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం మరియు సీఈసీపై అభిశంసన తీర్మానం వంటి అంశాలు విపక్షాలను ఏకం చేయడానికి రాజకీయ అస్త్రాలుగా దొరికాయి. ఇవి కేవలం తీర్మానాలు మాత్రమే కావు, విపక్షాల ఐక్యతకు ఒక 'లిట్మస్ టెస్ట్' వంటివి. సంఖ్యాబలం లేకపోయినా ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో నెట్టగలమనే ఆత్మవిశ్వాసాన్ని ఇవి విపక్షాల్లో నింపాయి. అయితే, ఢిల్లీ స్థాయిలో కనిపిస్తున్న ఈ ఐక్యత రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి మాయమవుతోంది. బెంగాల్‌లో మమత వర్సెస్ కాంగ్రెస్‌లెఫ్ట్, కేరళలో ఎల్డీఎఫ్ వర్సెస్ యూడీఎఫ్ పోరు విపక్షాల ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోంది. సీట్ల సర్దుబాటు, ప్రాంతీయ అస్తిత్వ పోరాటాలు ఈ కూటమికి పెను సవాలుగా మారాయి. తమిళనాడు, మహారాష్ట్రలో పొత్తులు బలంగా ఉన్నప్పటికీ, పంజాబ్, కేరళ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో విపక్షాల మధ్య 'పగటి పూట స్నేహం రాత్రి పూట యుద్ధం' అనే చందంగా రాజకీయాలు సాగుతున్నాయి.శత్రువుకు శత్రువు మిత్రుడు అవుతారంటారు. ప్రస్తుతం దేశ రాజకీయాలు ఈ సమీకరణంతోనే నడుస్తున్నాయి. ముఖ్యంగా విపక్ష కూటమి.

పైకి చూస్తే ఎవరికి వారే అన్నట్టుగా కనిపిస్తున్నా.. రాజకీయ శత్రువు కళ్ల ముందు కనిపించే సరికి.. ఏకం అవ్వాలనే కసి పెరుగుతోంది. నిజానికి, విపక్షాలకీ కలవాలనుంది. కలవడానికి బలమైన కారణాలూ ఉన్నాయ్. ఇండీ కూటమి విచ్చిన్నమైనా విపక్షాల్ని ఏకం చేయడానికి అస్త్రాలు వరుసగా దొరుకుతున్నాయ్. అందులో మొదటిది లోక్‌సభ స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం. అఫ్‌కోర్స్ ఆ తీర్మానం వీగిపోయింది. రెండ్రోజుల చర్చ తరువాత.. బుధవారం సాయంత్రం నాటి ఓటింగ్‌లో మూజువాణి ఓటుతో ఆ తీర్మానాన్ని తిరస్కరించింది లోక్‌సభ. నిజానికి ఈ తీర్మానం వీగిపోతుందని విపక్షానికి కూడా తెలుసు. కాకపోతే.. అందులో ఓ రాజకీయ వ్యూహం ఉంది. ఇండీ కూటమి ఐక్యతకు అదో లిట్మస్ టెస్ట్ లాంటింది. ఈ తీర్మానం విపక్షాల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను పక్కన పెట్టి, వారిని ఒకే తాటిపైకి తెచ్చింది. ఎలా చెప్పగలరు అలా అంటే.. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు కలిసి ఉమ్మడిగా నోటీసు ఇచ్చాయి. తీర్మానంపై చర్చ జరిగినప్పుడు కూడా ఒక్కటిగానే నిలబడ్డాయి. ఓటింగ్ సమయంలో కలిసే ఉండాలని మాట్లాడుకున్నాయి. ఓవరాల్‌గా.. సీట్ల సర్దుబాటులో సమస్యలు ఉన్నప్పటికీ.. బీజేపీ వ్యతిరేక పోరాటంలో తామంతా ఒక్కటేననే సంకేతాన్ని ప్రజల్లోకి పంపాయి విపక్షాలు.అటు బెంగాల్ లో మాత్రం పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా వెలిగిన వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తమ ఉనికిని చాటుకోవడంతో పాటు మమతా బెనర్జీని గద్దె దించడమే పరమావధిగా ముందుకు సాగుతున్నాయి.

గత ఎన్నికల్లో సున్నా స్థానాలకే పరిమితమైన ఈ కూటమి, ఈసారి క్షేత్రస్థాయిలో టీఎంసీ వ్యతిరేక ఓటును బీజేపీ వైపు మళ్లకుండా తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా తృణమూల్ ప్రభుత్వంపై ఉన్న అవినీతి ఆరోపణలు, నిరుద్యోగ సమస్యలను అస్త్రాలుగా చేసుకుని మమతా కంచుకోటలను బద్దలు కొట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.మమతా బెనర్జీకి అండగా నిలిచే మైనారిటీ, గ్రామీణ ఓటు బ్యాంకును దెబ్బతీయడం ఈ కూటమి ప్రధాన ఉద్దేశం. గతంలో కాంగ్రెస్‌కు పట్టున్న మాల్డా, ముర్షిదాబాద్ వంటి జిల్లాల్లో టీఎంసీని అడ్డుకుంటే, రాష్ట్రస్థాయిలో మమతా ప్రాభవం తగ్గుతుందని వీరి అంచనా. మమతా బెనర్జీకి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతి ఓటు తమకే పడాలని, తద్వారా టీఎంసీని బలహీనపరిచి మళ్లీ రాష్ట్రంలో తాము ఒక నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని లెఫ్ట్‌కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ టాస్క్ లో భాగంగానే వీరు సంయుక్తంగా భారీ ర్యాలీలు నిర్వహిస్తూ క్యాడర్‌లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు.టీఎంసీకి వ్యతిరేకంగా నిరంతరం వీధుల్లో పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ వంటి యువజన సంఘాలను లెఫ్ట్ కూటమి ముందు వరుసలో నిలుపుతోంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జరిగిన కుంభకోణాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మమతా బెనర్జీ క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారు.

మమతా బెనర్జీని పూర్తిగా ఓడించలేకపోయినా, ఆమెకు మ్యాజిక్ ఫిగర్ అందకుండా చేయడమే ఈ కూటమి అసలు టాస్క్. తద్వారా రాష్ట్రంలో టీఎంసీ ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయవచ్చని వీరు భావిస్తున్నారు. మమతా వ్యతిరేక ఓట్లు కేవలం బీజేపీకే పడతాయనే భ్రమను తొలగించి, తటస్థ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడంలో ఈ కూటమి ఎంతవరకు సఫలమవుతుందనేది బెంగాల్ భవిష్యత్తును నిర్ణయించనుంది. ఒకవేళ వీరు గణనీయమైన స్థానాలు సాధిస్తే, అది బెంగాల్ రాజకీయాల్లో మమతా శకానికి ముగింపు పలికే తొలి అడుగు అవుతుందని అనుకోవచ్చు. మరో వైపు ఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రవేశపెట్టిన తీర్మానం నోటీసులో విపక్షాలు ఏడు ప్రధాన ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత నిర్ణయాలు తీసుకుంటున్నారని, అనుచిత ప్రవర్తన రుజువైందని, ఎన్నికల అవకతవకలపై విచారణను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, సామూహికంగా ఓటు హక్కును రద్దుచేశారని విపక్షాలు ఆరోపించాయి. కొన్ని పార్టీలకు అనుకూలంగా పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని కూడా నోటీసులో పేర్కొన్నాయి. తమ ఆరోపణలకు బలంచేకూర్చే పలు సుప్రీంకోర్టు తీర్పులను సైతం నోటీసులో ప్రస్తావించాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా సీఈసీ వ్యవహరిస్తున్నారని ఆరోపించాయి.రాజ్యాంగ నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతిలోనే సీఈసీని తొలగించాల్సి ఉంటుంది.

ఇందుకు లోక్‌సభలో 100 మంది, రాజ్యసభలో 50 మంది సంతకాలు అవసరం. స్పీకర్ నోటీసును అంగీకరిస్తే ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీ ఈ ఆరోపణలను పరిశీలిస్తుంది. ఆరోపణలు నిజమని తేలితే తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఉభయ సభల్లోనూ హాజరైన ఎంపీల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తే తీర్మానం నెగ్గుతుంది.

## మూసీ విషజలాలతో బాధపడుతున్న 40లక్షల మంది బాధితుల గోస చూడండి

- మా నల్లగొండ ప్రజల ఆరోగ్యం గురించి మానవత్వంతో ఆలోచించండి
- మూసి పునరుజ్జీవనం చేయాలని ఆలోచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం భవిష్యత్ తరాలకు మేలు చేస్తుంది
- ప్రజల ఆరోగ్యం కోసం చేస్తున్న మంచి పనిని ప్రతిపక్షాలు రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్న
- అభివృద్ధి,ప్రజా సంక్షేమమే మా ప్రధాన ఎజెండా..
- రానున్న రోజుల్లో ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతం మరో కోకాపేటా కానుంది
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**జయభేరి, హయత్ నగర్:**

హయత్ నగర్ సాయిబాబా టెంపుల్ (తొర్రూర్ x రోడ్) నుండి ZEE స్కూల్ వరకు సుమారు 10కోట్ల అంచనా వ్యయంతో 2లేన్ నుండి 4లేన్ రహదారిగా అభివృద్ధి చేస్తున్న పనులకు శనివారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,ఆర్ అండ్ బి ఈఎన్సి మోహన్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, నేలపాటి రామారావు, మెగావత్ గణేష్‌నాయక్, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు,పలువురు నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా,ప్రజా అవసరాల మేరకు పలు రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం.. ఇవాళ హయత్ నగర్ సాయిబాబా ఆలయం నుండి ZEE స్కూల్ వరకు 4లేన్ రోడ్ గా అభివృద్ధి పనులకు 10 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం.. సోమవారం నుండి పనులు మొదలవుతాయి. ఈ ప్రాంతంలో విద్యా,ఇతర పనుల నిమిత్తం ఎక్కువ గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి స్థిరపడ్డ వారు ఎక్కువ ఉంటారు. గతంలో హైదరాబాద్ ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ రోడ్డు కోసం కృషి చేశాను..కేంద్రమంత్రి గడ్కరీ స్వయంగా కోమటి రెడ్డి కృషివల్లే అని ఆ అంశాన్ని ప్రస్తావించారు. ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు డబుల్ డెక్కర్ నిర్మాణం రాబోతుంది.. నాగపూర్ 8కిలోమీటర్లు తర్వాత అతిపెద్దది మన ప్రాంతంలో 6కి.మీ నిర్మిస్తున్నాం..



## మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం

- ప్రజా సమస్యల పరిష్కరానికి నిబద్ధతతో పని చేస్తాం.. అభివృద్ధి చేసి చూపిస్తాం
- గత ప్రభుత్వం నిధుల మళ్లింపే ఏజెన్సీ వెనుకబాటుకు కారణం
- నందిగరువు 'మాట - మంతి' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**జయభేరి, అల్లూరి సీతారామరాజు :**

"కూటమి సర్కారు పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం'. మీ కష్టాలు వినడానికి... సమస్యలు తీర్చడానికి... కన్నీరు మీ గడప తొక్కకుండా చూడటానికి మేము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాం. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకోవడానికి కూడా ప్రజలు భయపడేవారు. కష్టాలు చెప్పుకోవడానికి అప్పటి ఎమ్మెల్యే దగ్గరకు వెళ్తే... మీ ఊరు ఎక్కడుంది? అనే స్థాయి నుంచి... మీ సమస్యలు తెలుసుకోవడానికి మొత్తం ప్రభుత్వ యంత్రాంగమే మీ ముందుకు వచ్చేలా పాలనను ప్రక్షాళన చేశామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టపడే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడితే... మేం మరింత ఉత్సాహంగా పని చేస్తాం. మీరు సమస్యలు చెప్పుకోవడానికి రోడ్ల మీదకు రాక ముందే పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటామని చెప్పారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో గిరిజనులతో నిర్వహించిన 'మాటా - మంతి' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకీ అధిక ప్రాధాన్యత ఇస్తోంది. 40 గడపలు ఉన్న నందిగరువు గ్రామానికి దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి రోడ్డు వేయించాం. గిరిశిఖర గ్రామాల్లో గర్భిణీలు పడుతున్న ఇబ్బందులు చూడలేక, ఏజెన్సీలో డోలీ మోతలు కనిపించకూడదని కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మిస్తున్నాము.

మీరు ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఏనాడూ మీ గ్రామానికి రాలేదు. మీ కష్టం వినలేదు. వారి హయాంలో నిధులు మళ్లించారు తప్పితే... ఏనాడు కూడా అభివృద్ధి ఊసే ఎత్తలేదు. జలజీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే గిరిజన గ్రామాల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు వేశాం. గిరిశిఖర ప్రాంతాల్లో వేయాల్సిన రోడ్లు... ఇవ్వాల్సిన నీళ్లు... కట్టించాల్సిన పాఠశాల భవనాలు ఇంకా ఉన్నాయి. రాబోయే కాలంలో నిబద్ధతతో వాటన్నింటినీ పూర్తి చేస్తాం.

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

రూపాయల అంచనాలతో మూసీ ప్రాజెక్టును అమలు చేస్తామని చెబుతూ వేలాది ఇళ్లను కూల్చివేయాలని చూస్తోందని కేటీఆర్ ఆరోపించారు. శనివారం హిమాయత్ సాగర్ వద్ద నిర్వహించిన "మూసీ పునరుజ్జీవం - పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్" కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్, సోషల్ ఇంపాక్ట్ స్టడీ లేదా పర్యావరణ ప్రభావ నివేదికలు లేకుండానే వేలాది ఇళ్లను కూల్చివేస్తామని ప్రజలను భయపెడుతోందని కేటీఆర్ విమర్శించారు. భూసేకరణ చట్టాలను పక్కనపెట్టి వేల కోట్ల అవినీతి జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, కానీ అవినీతి ప్రాజెక్టులకు మాత్రం కచ్చితంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.

**ప్రజల ఇళ్లను కాపాడుతామని హామీ:** హైదరాబాద్ నగర ప్రజల ఇళ్లను కాపాడేందుకు పార్టీలకు అతీతంగా పోరాడతామని కేటీఆర్ తెలిపారు. మూసీ ప్రాజెక్టు కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని చెప్పారు. ఒకటి రెండు సంవత్సరాలు ప్రజలు ఐక్యంగా పోరాడితే భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చినప్పుడు "బుల్డోజర్ పాలన"కు ముగింపు పలికి ప్రజల ఇళ్లను రక్షిస్తామని హామీ ఇచ్చారు.

**మూసీ ప్రాజెక్టు ఖర్చులపై ప్రశ్నలు:** వందల కిలోమీటర్లకు పైగా ఉన్న నమామీ గంగా ప్రాజెక్టుకు రూ.42 వేల కోట్లు మాత్రమే ఖర్చు కాగా, కేవలం 55 కిలోమీటర్ల మూసీ అభివృద్ధికి ఎందుకు లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కేటీఆర్ ప్రశ్నించారు.

**బీఆర్ఎస్ ప్రణాళిక ఏమిటి?** మూసీ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు ప్రారంభించిందని కేటీఆర్ తెలిపారు. మురికినీటిని పూర్తిగా శుద్ధి చేయడానికి ఎస్‌టీపీల నిర్మాణానికి రూ.3,800 కోట్లకు పైగా నిధులు కేటాయించామని చెప్పారు. ఇవి పూర్తయితే మూసీలోకి ఒక్క చుక్క మురికినీరు కూడా చేరదని అన్నారు. అలాగే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా గోదావరి నది నుంచి నీటిని తీసుకువచ్చి మూసీలోకి విడుదల చేసే ప్రణాళిక కూడా రూపొందించామని వెల్లడించారు. దీనికి సుమారు రూ.1,100 కోట్లు సరిపోతాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం అదే పనికి రూ.10 వేల కోట్ల అంచనాలు పెంచి అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు.

**భూములపై దృష్టి పెట్టిన ప్రభుత్వం?:** మూసీ ప్రాజెక్టు పేరుతో సుమారు 3,300 ఎకరాల భూమిపై కన్నేసిందని కేటీఆర్ ఆరోపించారు. ఆ భూముల విలువ సుమారు రూ.1.5 లక్షల కోట్లు ఉంటుందని చెప్పారు. ఈ భూముల కోసం రియల్ ఎస్టేట్ ప్రయోజనాలతోనే ఈ ప్రణాళిక తీసుకొచ్చారని విమర్శించారు. ప్రజల ఇళ్లను కూల్చి వారి పునాదులపై ప్రాజెక్టులు నిర్మించడం అన్యాయమని కేటీఆర్ పేర్కొన్నారు. కేవలం రూ.16,000 కోట్లతో 57 కిలోమీటర్ల మూసీ అభివృద్ధి సాధ్యమని, అదే ప్రణాళికను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# తోపుగాని చెరువు.. తీర్చును నీటి కరువు..!

- గోదావరి జలాలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూజలు

**జయభేరి, యాదగిరిగుట్ట, మార్చి14 :**



యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువులో గోదావరి జలాలకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం తోపుగాని చెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తోంది. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి చెరువు నిండేలా చేసి ప్రజలకు,రైతులకు నీరు అందించడం తమ లక్ష్యమని అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువు నిండడంతో పరిసర ప్రాంతాల చెరువులు కూడా నింపేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యాదగిరిగుట్ట నుండి వంగపల్లి, రామాజీపేట, తాళ్ల గూడెం తదితర 15 పైగా గ్రామాలకు చెరువులు నింపి నీరు అందే విధంగా చర్యలు చేపట్టామని చెప్పారు. చెరువులు నిండడంతో రైతులకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు,రైతులకు సాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ బూడిద మధు, పేరబోయిన సత్యనారాయణ యాదవ్, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, మదర్ డైరీ డైరెక్టర్ పుష్పాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాంకేతికతకు చేరువ కావాలి

- బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట :**




వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక తను అందిపుచ్చుకోవడం ద్వారానే రైతులకు గిట్టుబాటు ధర,అధిక దిగుబడులు సాధ్యమవుతాయని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మన కృషి అగ్రి డ్రోన్ సెంటర్ ను ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. అగ్రి డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు సమయం,శ్రమతో పాటు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పంటలపై పురుగు మందుల పిచికారీ,ఎరువుల వినియోగం వంటి పనులను తక్కువ సమయంలో సమర్థవంతంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. అనంతరం కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ వాణి భరత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బూడిద మధు,పేరబోయిన సత్యనారాయణ,మదర్ డైరీ డైరెక్టర్ పుష్పాల నర్సింహ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్లు హరీష్,కొల కృష్ణ,నరసింహ, ఊట్కూరి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దోబీఘాట్కు శంకుస్థాపన

- కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు

**జయభేరి, పరవాడ:**



అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన వెన్నెలపాలెం గ్రామంలో దోబీఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ నాయకులు పైల సత్యనారాయణ, వెన్నెల అయ్యబాబు, వెన్నెల సూరిబాబు, మాసవరపు దేముడు నాయుడు తదితరులు పాల్గొన్నారు. పాలకవర్గ సభ్యులు పైల రేగారావు, యలమంచిలి వెంకటరావు, మాసవరపు ముత్యాల నాయుడు, బండారు నాయుడు, గబాల సన్యాసిరావు, పైల సన్యాసిరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ రజకులు, పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఎన్టీపీసీ నుంచి విడుదల అయ్యిన 8 లక్షల సీస్సార్ నిధులుతో గత 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న దోబీఘాట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం కోసం కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు,సర్పంచ్ వెన్నెల అప్పారావు, గ్రామ జనసేన నాయకులకు అలాగే నిధులు మంజూరు చేసిన ఎన్టీపీసీ సింహాద్రి యాజమాన్యానికి గ్రామ పెద్దలు, ప్రజలు, రజకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జయభేరి, పరవాడ:**



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పెదముషిడివాడ,ముత్యాలమ్మ పాలెంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఆశా వర్కర్లు & అంగన్వాడీ టీచర్లకు చీరలు & స్వీట్లు పంపిణీ చేశారు. పరవాడ మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరణం నర్సింగరావు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భవించి నేటికి 13 ఏళ్లు పూర్తయ్యాయి. 2014లో ప్రశ్నించడానికే పార్టీ అనే నినాదంతో సామాజిక మార్పు లక్ష్యంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేనను స్థాపించారు. ప్రారంభ దశలో ఎన్నో ఎదురుదెబ్బలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ పార్టీ ముందుకు సాగింది.

ఓటములను జయించి 2024 ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్ తో చారిత్రక విజయాన్ని సాధించింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు బలిరెడ్డి అప్పారావు గ్రామ అధ్యక్షుడు బోండా అచ్చిబాబు, దలిబొయిన దేముడు, ఇసరపు నాగరాజు, రావాడ శివ శంకర్, నాగరాజు, పిల్లా సతీష్ తదితరులు స్థానిక ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యువతీ, యువకులు రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

- బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి

**జయభేరి, దేవరకద్ర :**



పాలమూరు జిల్లాలోని ప్రతి గ్రామం మరియు మండలంలోని యువతీ, యువకులు కబడ్డీ, ఖోఖో తదితర క్రీడలు ఆడి రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి కోరారు.

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం బూత్పూర్ మండలం మరియు పట్టణంలో భారతదేశపు అతి పెద్ద క్రిడా వేడుక ప్రధాన మంత్రి సంసద్ కేల్ మహోత్సవం కార్యక్రమం గురించి శనివారం ఏర్పాటు చేసిన విలేకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడారంగం విషయంలో తాము యువకులకు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సంసద్ ఇంచార్జ్ జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు గూటం శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు గాల్ రెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఫరూక్, మహేష్ గౌడ్, మల్లికార్జున రెడ్డి, మాధవ రెడ్డి, నరేష్ చారీ ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మన్యంకొండలో వైభవంగా తిరుచ్చి సేవ

- అలంకరణలో భక్తులకు స్వామివారి దర్శనం

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవా పవిత్ర పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కనుల పండువగ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గర్భగుడి నుండి శోభాయ మానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై ఊరేగింపుగా దేవాలయం ముందున్న రథ మండపం వరకు తీసుకువచ్చారు. అనంతరం అక్కడ దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని మళ్లీ తిరుచ్చి వాహనంపై ఊరేగింపుగా గర్భగుడిలోకి తీసుకవెళ్లే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా అలంకరణలో స్వామివారు తిరుచ్చి వాహనంపై దేవస్థానం పురవీధుల గుండా ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. ఈ దృశ్యాన్ని చూసి భక్తులు భక్త పారవశ్యంతో పులకించి పోయారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారం పర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య పర్యవేక్షకుడు నిత్యానంద చారిలతోపాటు దేవస్థానం పురోహితులు, సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**జయభేరి, పరవాడ:**

మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 2 తారీకు నుంచి 20 తారీకు వరకు 16 రోజులు కార్యక్రమంలో భాగంగా శనివారం పరవాడ మండల పరిషత్ కార్యాలయము నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, పరవాడ వైద్యాధికారులు,డిప్యూటీ ఎంపీడీఓ,సూపర్వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పరవాడ సెక్టార్ సూపర్వైజర్, పరవాడ 2 మహిళా సంరక్షణ కార్యదర్శ , వెలుగు సీసీ , అంగన్వాడి కార్యకర్తలుకు ఆయాలకు మహిళా దినోత్సవ భాగంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వెలుగు కార్యాలయంలో మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181,బాలల హెల్ప్ లైన్ నెంబర్ గురించి వివరించటం జరిగింది.



# జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీర మహిళలు పలు సేవా కార్యక్రమాలు




**జయభేరి, పరవాడ:**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరవాడ మండలంలోని జనసేన పార్టీ వీర మహిళలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు జనసేన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించడంతో దీనిలో పెందుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కూడా జనసేన పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా పరవాడ మండలంలో జనసేన వీర మహిళలు పారిశుద్ధ్య కార్మికుల మధ్య కేక్ కటింగ్ చేసి, వారిని శాలువాతో సత్కరించి పండ్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి,దాసరి వెంకట జయలక్ష్మి,గంగు పావని నాయుడు,మడక గౌరీ,సతివాడ జ్యోతి, చింతకాయల సుజాత,దుల్ల రమణమ్మ ,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ మహోత్సవానికి హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం జరిగిన కాంగ్రెస్ నాయకుడు వంశీధర్ రెడ్డి నూతన ఇంటి గృహప్రవేశానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండలం మాజీ జడ్పిటిసి బల్సుపల్లి లక్ష్మీకాంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో శనివారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. దేవరకద్ర మండలంలో 745 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, శ్రీ వాణి శిశు మందిర్ లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.



## ముఖ్యమంత్రితో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**జయభేరి, దేవరకద్ర :**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లతో పాటు ఎమ్మెల్యేలు,తదితర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు బిడ్డకు అండగా నిలిచిన కొండా ప్రశాంత్ రెడ్డి

- **దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి ఉదారత**



**జయభేరి, దేవరకద్ర :**

లాక్రోస్ క్రీడలో భారత జట్టుకు ఎంపికైన పాలమూరు మట్టి బిడ్డ కృష్ణకు మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి అండగా నిలిచారు.చిన్న వయసులోనే కృష్ణ ఇంతటి ఉన్నత స్థాయికి ఎదగడం మన జిల్లాకే గర్వకారణమని కొండా ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. వచ్చే నెలలో జరగబోయే ప్రపంచ కప్ పోటీల్లో పాల్గొంటున్న కృష్ణకు ఆర్థిక ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన తన వంతుగా ఆర్థిక సాయాన్ని కూడా ప్రశాంత్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ..కృష్ణ అంతర్జాతీయ స్థాయిలో రాణించి,ప్రపంచ కప్ గెలిచి మన జిల్లాకు, మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కృష్ణకు ధైర్యం చెబుతూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 14 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభం అయినాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 183 మంది విద్యార్థులకు 182 మంది హాజరైనట్లు ఒకరు ఆబ్సెంట్ అయినట్లు తెలిపారు. మోడల్ స్కూల్లో 213 మందికి 212 మంది హాజరైనట్టు ఒకరు ఆబ్సెంట్ ఎంఈఓ మంజూషా రాణి తెలిపారు.

## కృంగిపోయిన వంతెన పట్టించుకోని ఏఈ



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 14 :**

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ఇటీవల వాగుపై నిర్మించిన వంతెన కృంగిపోయిందని గ్రామస్తులు అన్నారు శనివారం వారు మాట్లాడుతూ వేల్పుపల్లి గ్రామ పరిధిలోని వాగును ఇటీవల రిపేరు నిమిత్తం వంతెనను తీసి అందులో ఉన్న పాత పైపులనే మళ్లీ వేసి రిపేరు చేశారని అట్టి వంతెనపై రోడ్డు వెయ్యడంతో పొంగిపోయిందని ఏఈ నిర్లక్ష్యంతో ఈ సంఘటన జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. నిర్లక్ష్యంగా పనులు చేసిన కాంట్రాక్టర్, పంచాయతీ రాజ్ ఏఈ చక్రధర్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

**ఏ ఈ వివరణ...**

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ఇటీవల వాగుపై నిర్మించిన వంతెన లారీల రాకపోకలతో పొంగిపోయిందని అందుకు కాంట్రాక్టర్ నరేందర్ నిర్లక్ష్యంతో జరిగిందని అట్టి కాంట్రాక్టర్కు నిధులను నిలిపివేస్తామని పంచాయతీరాజ్ ఏఈ చక్రధర్ తెలిపారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 14 :**

గ్రామాన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు శనివారం 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా నర్సరీలో గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు ఎదుర్కొంటున్నలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 14 :**




రైతుల ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సరియైన వ్యవసాయ విద్యుత్ సరఫరా అందడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. అనేక గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉందని దీని వల్ల రైతుల మోటర్లు తరచూ కాలిపోతున్నాయని అన్నారు.

అప్పుడు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఇది పెద్ద ఆర్థిక భారంగా మారింది అన్నారు అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా బోర్లు నడవక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు ప్రభుత్వ వెంటనే స్పందించి రైతులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని అన్నారు. లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించి కాలిపోయిన ట్రాన్స్ఫారం తక్షణమే మార్చాలని డిమాండ్ చేశారు కాలిపోయిన రైతు మోటార్లకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ బానోతు శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు ధ్యాన బోయిన సత్యనారాయణ, పాముల రామచంద్రం, మోత్కుపల్లి బిక్షపతి, యువమోర్చ జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చిలుకూరి రమేష్, బర్మా జహంగీర్, రేఖల బాలరాజు, రమేష్ నాయక్, వల్లపు ప్రసాద్, గుగులోతు మోహన్ నాయక్, కందోజు బాల చారి, బ్రహ్మచారి, మహేష్, శ్రీరాములు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలి

- **కంకణాల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**

**జయభేరి, చింతపల్లి :**

ప్రతి ఒక్కరు శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండల శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహాకులు శాలువాతో కంకణాల వెంక రెడ్డినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్, రమావత్ మాంత్య నాయక్, మాదగోని కృష్ణ గౌడ్, రమావత్ శ్రీను నాయక్, ఉడుత శంకరయ్య, మెరిక సత్తి, కలగోని రజిని కాంత్, ఆలయ నిర్వాహకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- **సమాజంలో మత సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించి మానవత్వమే పరమావధిగా సాగే పవిత్ర మాసం రంజాన్**
- **నేనావత్ బాలు నాయక్**



**జయభేరి, చింతపల్లి :**

మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి పాల్గొని, అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## SHOను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**జయభేరి, రేగొండ :**

రేగొండ మండల పోలీస్ స్టేషన్ కి నూతన SHO ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన D.సుధాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేగొండ మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, మాజీ ఎంపిటిసి పట్టెం శంకర్, రంగయ్యపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, దమ్మన్నపేట ఉపసర్పంచ్ & గ్రామ శాఖ అధ్యక్షులు చుక్క జనార్ధన్, నడిపెల్లి చక్రిదర్ రావు, ఎండి షాబిర్, నువ్వు నూనె రాజ్ కుమార్, కాంగ్రెస్ యూత్ నాయకులు కొమర్రాజు భాస్కర్, పున్నం సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

- **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: చైర్మన్ శిరీష కృష్ణారెడ్డి**

**జయభేరి, శామీర్ పేట్, మర్చి 14:**



అలియాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని మురహరిపల్లిలో గల 13వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించి రహదారులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటేందుకు గాను పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. వర్షాలు ప్రారంభమయ్యే సమయానికి మొక్కలు నాటాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు హనుమాన్ దాస్, గురుకుల దీప, ఎల్లు దీపిక, యూసుఫ్ బాబా, వెంకటేష్, స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంటలో ఘనంగా 'రంజాన్ తోఫా' కిట్ల పంపిణీ

**జయభేరి, శామీర్ పేట్, మర్చి 14:**




మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూంకుంట ప్రాంతంలో రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని ప్రభుత్వం తరపున ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న 'రంజాన్ తోఫా' దుస్తుల కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక మజీద్ వద్ద మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజనాల శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. వారు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న దుస్తుల కిట్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మరియు దానధర్మాలతో ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో రంజాన్ తోఫా కిట్లను అందజేస్తూ వారి పండుగను ఆనందంగా జరుపుకునేలా సహకరిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ అమజాద్ ఖాన్, అప్సర్ బేగ్, షేక్ నవాబ్, తహేర్, అన్వర్ బేగ్, మున్వర్ బేగ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు గొప్ప వరం కళ్యాణ లక్ష్మి

- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **లింగారెడ్డి గూడా గ్రామంలో ఐదు మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**జయభేరి, షాద్ నగర్, మార్చి 14 :**



పేదింటి ఆడపడుచుల పెళ్ళికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో 5 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....వివాహం ప్రస్తుత తరుణంలో అత్యంత ఖరీదైనదిగా మారిందని, ఈ నేపథ్యంలోనే పేద మహిళలకు అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, సాయిరాం, రంగంపల్లి రమేష్ గౌడ్, ఎర్రోళ్ల జంగయ్య, ఫకీర్ భాష, అరుణ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఖదీర్, బక్కని చిన్న, నరసింహ, ఒక్కని శివ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులు అప్పన్నగారి శోభ, ఎర్రోళ్ల చంద్రకళ, బక్కని అరుణ, అత్యం మాధవి, బొగురాం యాదమ్మ ఈ చెక్కులను అందుకున్నారు.

## వంట గ్యాస్ కొరత..

- **విద్యుత్ యూనిట్‌పై 2 రూపాయలు సబ్సిడీ**

**జయభేరి, చెన్నై మార్చ్ 14 :**

దేశంలో ఏర్పడిన వంట గ్యాస్ సిలిండర్ల సంక్షోభంపై తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ కొరతతో తమిళనాడులో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. ఈ క్రమంలో ప్రజలపై కొంత భారాన్ని తగ్గించాలని.. ఇందులో భాగంగా విద్యుత్ పై సబ్సిడి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా యూనిట్ పై 2 రూపాయలు సబ్సిడీని ప్రకటించింది. LPG నుండి విద్యుత్ స్టవ్‌లకు మారే రెస్టారెంట్లు, టీ దుకాణాలు, క్లౌడ్ కిచెన్‌లు, ఇతర ఆహార తయారీ కేంద్రాలకు యూనిట్‌కు రూ.2 చొప్పున రాయితీని ఇవ్వనున్నట్లు వెల్లడించింది.

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వాణిజ్య అవసరాల కోసం LPG వినియోగంపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు అమల్లో ఉన్నంత కాలం తమిళనాడులో ఈ రాయితీ వర్తించనుంది.




# మోగిన సమ్మె సైరన్..

- మార్చి 26 నుంచి ఆర్టీసీ సమ్మె
- ఆర్టీసీ యాజమాన్యానికి జాయింట్ యాక్షన్ కమిటీ అధికారికంగా సమ్మె నోటీసును
- ఆర్టీసీ జేఏసీ నేతృత్వంలో మొత్తం 31 డిమాండ్లతో కూడిన నివేదిక
- ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసి, పని చేస్తున్న ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని ప్రధానంగా డిమాండ్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 14 :**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది ఆందోళన బాట పట్టనున్నారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందంటూ కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించాయి. మార్చి 13న డెడ్‌లైన్ విధించినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో శుక్రవారం ఆర్టీసీ యాజమాన్యానికి జాయింట్ యాక్షన్ కమిటీ అధికారికంగా సమ్మె నోటీసును అందజేసింది. ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై గత నెలలోనే ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. మార్చి 13లోగా పరిష్కారం లభించకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని, ఆపై సమ్మెకు దిగుతామని స్పష్టం చేశాయి. అయితే ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో కదలిక లేకపోవడంతో ఆర్టీసీ ఎండీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు, అలాగే కార్మిక శాఖ కమిషనర్‌కు నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. చట్టప్రకారం 14 రోజుల నోటీసు పిరియడ్ తర్వాత అంటే మార్చి 26 తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బస్‌లు నిలిపివేసి సమ్మె ప్రారంభించనున్నట్టు జేఏసీ స్పష్టం చేసింది. ఆర్టీసీ జేఏసీ నేతృత్వంలో మొత్తం 31 డిమాండ్లతో కూడిన నివేదికను యాజమాన్యానికి సమర్పించారు. ఇందులో ఆర్థికపరమైన అంశాలతోపాటు సంస్థ మనుగడకు సంబంధించిన కీలక డిమాండ్లు ఉన్నాయి. ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసి, పని చేస్తున్న ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2017 నాటి వేతన సవరణను అమలు చేసినప్పటికీ , దానికి సంబంధించిన ఎరియర్స్‌ను ఇంకా చెల్లించలేదు. సుమారు 2,150 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కార్మికులు కోరుతున్నారు. 2021 నాటి వేతన సవరణను 30 శాతం ఫిట్‌మెంట్‌తో తక్షణమే ప్రకటించి, అమలు చేయాలని జేఏసీ డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రావాల్సిన నిధుల్లో కోత విధిస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. నెలకు 350 కోట్ల చొప్పున ఎటువంటి మినహాయింపులు లేకుండా ఆర్టీసీకి చెల్లించాలని వారు కోరుతున్నారు. గత ప్రభుత్వం నుంచి రావాల్సిన 2500 కోట్ల పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సంస్థను కాపాడుకోవడంలో భాగంగా ఈవీ బస్‌ల నిర్వహణపై జేఏసీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఎలక్ట్రిక్ బస్‌లను ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా, ఆర్టీసీ ద్వారానే నడపాలని, తద్వారా సంస్థ ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించింది. మహాలక్ష్మి పథకం అమలులోకి వచ్చిన తర్వాత బస్సుల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. దీని వల్ల కండక్టర్లు, డ్రైవర్లపై పని భారం అధికమైందని, దీనిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. మరోవైపు ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. దీని వల్ల కార్మికులకు తమ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకు ఒక ప్రజాస్వామ్య వేదిక లభిస్తుందని వారు భావిస్తున్నారు.

# బిజెపి చేతగాని పాలనకు నిదర్శనం దేశంలో గ్యాస్ కొరతే సాక్ష్యం

- మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి కట్టెల పొయ్యి వంట్ట తో నిరసన వ్యక్తం చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**



మేడ్చల్ మల్కాజ్ గిరి ఉప్పల్ రింగ్గు రోడ్డు చౌరస్తాలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ కొరతపై బిజెపి కేంద్ర ప్రభుత్వ చేతగానితనానికి వ్యతిరేకంగా... కట్టెల పొయ్యి, కాలి సిలిండర్ లతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ... వంట గ్యాస్ కొరతతో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం పైకి మండిపడ్డారు. గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు సరఫరా కూడా చేయలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పేదలు మధ్యతరగతి కుటుంబాలు వంట గ్యాస్ కోసం ఇబ్బంది పడుతున్నారని ఇది కేంద్ర ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు రామ్ చంద్రా రెడ్డి, చంద్రిక, శ్యామ్ చరణ్ రెడ్డి, కార్యదర్శి శ్రీవిద్య, జిల్లా అధ్యక్షులు అజయ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు మౌనిష్, జిల్లా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# చిల్కానగర్ మసీద్ ఈ నూర్ ఈ మదీనా మజీద్ లో ఇఫ్తార్ విందు

- ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్
- రంజాన్ మాసం సహనం, దానం, సోదర భావానికి ప్రతీక : BRS పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని మసీద్ ఈ నూర్ ఈ మదీనా మజీద్ లో కమిటీ అధ్యక్షులు హనీఫ్, వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్టగా ఉపవాస దీక్షలు చేస్తారని భారత దేశంలోనే సర్వ మతాలు సమానమేనని, చిల్కానగర్ డివిజన్లో హిందూ ముస్లింలు గంగా జమున తహసీబు వలె సోదర భావంతో కలిసి ఉంటారని అది చిలుక నగర్ ప్రత్యేకత అని కొనియాడారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు అబ్బు బాయ్, మహమూద్, అల్తాఫ్ ,షఫీ, గౌస్, పెద్ద కాసిం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మాసా శేఖర్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బంటి గౌడ్, బాలు మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజలకోసం ప్రజా ప్రభుత్వం.. అభివృధ్ధి కోసం ప్రగతి ప్రణాళిక

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- యాచారం మండలం-గున్ గల్, మొండి గౌరెల్లి, యాచారం, చౌదర్ పల్లి, చింతుళ్ళ, గ్రామాల్లో "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- గ్రామాలలో అభివృధి పనులకు శ్రీకారం

**జయభేరి, యాచారం :**



"ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేడు యాచారం మండలంలో శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకె పాలనను అందిస్తుందని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాటానికే రాష్ట్ర ప్రభుత్వం "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం తీసుకుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అధికారులు ప్రజాసమస్యలపై దృష్టిసారించాలని, వారి కష్టాలను వారి గడప దాకా వెళ్లి తెలుసుకుని పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపడుతున్న ప్రతీ పథకం పేదవారికి చేరాలని, అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలని ఆ బాధ్యత పూర్తిగా అధికారుల పైననే ఉందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గృహ జ్యోతి పథకం లో జోరో బిల్లు రావటం లేదని ప్రజలు ఎమ్మెల్యేని అడగగా అధికారులను సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు సంక్షేమ పథకాలపై ప్రజలజ క్షుణ్ణంగా వివరించాలని, వారికీ పథకం వస్తుందో లేదో రాకపోతే దానికి గల కారణం వారికీ అర్థం అయ్యేలా వివరించాలని తెలిపారు. కొంతమంది అధికారులు అలసత్వం వీడాలని అన్నారు. అధికారులపై తనకు కోపం ఉండదని పని చేసే అధికారులను గౌరవిస్తామని, పని చేయనివారి ఊపక్షించేది లేదని ఆయన తెలిపారు.



# దేవరాయాంజాల్‌లో ఘనంగా వివాహ వేడుక

- వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు

**జయభేరి, శామీర్ పేట్, మర్చి 14:**

దేవరయాంజాల్‌కు చెందిన భీమిడి బాల్ రెడ్డి గారి మేనమామ సింగాపురం ధర్మన్ రెడ్డి గారి కుమార్తె ప్రతిభా రెడ్డి - వెంకట్ రాంరెడ్డిల వివాహం అంతాయి పల్లి లోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. కాగా ఈ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ , జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సందీప్ గౌడ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భోజన తాంబూలాలు స్వీకరించారు.

# మున్సిపల్ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

- పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం: చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి




**జయభేరి, శామీర్ పేట్, మర్చి 14:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి పాల్గొని వారిని సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధిలో పారిశుధ్య సిబ్బంది కృషి ఎనలేనిదన్నారు. సిబ్బంది ఇలాగే పనిచేస్తూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రునికి అర్ఎంపి అసోసియేషన్ చేయూత



**జయభేరి, పరకాల, మార్చి 14:**

పరకాల మండలం లోని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పైడిపాల వెంకటేశ్వర్లుకు చిన్ననాటి మిత్రుడైన చెరిపెల్లి శంకర్ తల్లి చెరిపెల్లి ఐలమ్మ చనిపోయిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులు శంకర్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి ఇంటికి అవసరమైన బియ్యము, నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ పరకాల మండల అధ్యక్షులు దొమ్మటి బాబురావు, గౌరవ అధ్యక్షులు గందె శ్రీనివాస్, కోశాధికారి ఎండి.యాకోబు గ్రామ వాసి తిక్క సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

- ఘనంగా కిడ్స్ టైం ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**




మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో కిడ్స్ టైం ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్ పాల్గొని స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా విశేషంగా ఆకట్టుకున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి మారుతున్న కాలంతోపాటు నూతన విధానాలతో మెరుగైన విద్యను అందించాలని ఆకాంక్షిస్తూ కిడ్స్ టైం ప్లే స్కూల్ మరింత అభివృద్ధి చెందాలని సింగిరెడ్డి పద్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో హెబ్బా పటేల్..



'దర్జా' మూవీతో అందరినీ మెప్పించిన మ్యాక్ (సలీం మాలిక్) ఈ మూవీకి స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు. ఆడియెన్స్‌కి కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా, డిఫరెంట్ సబ్జెక్ట్‌లతో ఆకట్టుకునే దర్శకుడు మ్యాక్ (సలీం మాలిక్) ఈ సారి ఓ కొత్త కాన్సెప్ట్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. ఈ ప్రాజెక్ట్‌కి మాటలు, పాటల్ని భాష్యశ్రీ అందించనున్నారు. కేవీఆర్ అడిషనల్ స్క్రీన్ ప్లేని రాశారు. ఎం. సమీర్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చనున్నారు. విష్ణు పానికర్ కెమెరామెన్‌గా పని చేయనున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా హెబ్బా పటేల్ నటించనున్నారు. మిగిలిన వివరాల్ని చిత్రయూనిట్ త్వరలోనే ప్రకటించనున్నారు. హెబ్బా పటేల్ విషయానికి వస్తే.. 2014లో తిరుమనం ఎనుం నిఖా సినిమాతో తమిళ సినీరంగంలోకి అడుగుపెట్టింది. కానీ కన్నడలో వచ్చిన అధ్యక్ష సినిమా ముందుగా విడుదలైంది. అదే ఏడాది తెలుగులో అలా ఎలా ? సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ మరుసటి ఏడాది 2015లో వచ్చిన కుమారి 21 ఎఫ్ సినిమా ఆమెకు బ్రేక్ ఇచ్చింది. ఈ మూవీతో తెలుగులో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత తెలుగులో ఈడోరకం ఆడోరకం, ఎక్కడికి పోతావు చిన్నవాడా, నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, అలా నిన్ను చేరి, ఓదెల రైల్వే స్టేషన్ వంటి చిత్రాల్లో నటించింది. కానీ ఆమెకు సరైన స్టార్ డమ్ రాలేదు.



# "ధురంధర్ 2"పై భారీ క్రేజ్.. "ధురంధర్ 3" ప్లాన్స్‌లో దర్శకుడు

ప్రస్తుతం ఇండియా వైడ్‌గా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో "దురంధర్ 2" ఒకటి. టాలెంటెడ్ బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ హీరోగా, టాలెంటెడ్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ సీక్వెల్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రం అన్ని ప్రాంతాల్లో కూడా అద్భుతమైన బుకింగ్స్ నమోదు చేస్తూ సెన్సేషన్ సృష్టిస్తోంది. ధురంధర్" మొదటి భాగం మంచి విజయాన్ని అందుకోవడంతో దాని సీక్వెల్ అయిన "ధురంధర్ 2"పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా రణ్వీర్ సింగ్ నటన, ఆదిత్య ధర్ దర్శకత్వం కలిసిరావడంతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటికే ట్రైలర్, టీజర్‌కు వచ్చిన రెస్పాన్స్ కూడా ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌ని తెలియజేస్తుంది. విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ రికార్డు స్థాయిలో జరుగుతుండడంతో ఈ చిత్రం సీక్వెల్స్‌లో కొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలాంటి భారీ హైప్ మధ్య ఇప్పుడు మరో క్రేజీ వార్త బయటకు వచ్చింది. దర్శకుడు ఆదిత్య ధర్ ఇప్పటికే "ధురంధర్ 3 పనులు కూడా మొదలుపెట్టినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. "ధురంధర్ 2"పై వస్తున్న స్పందనను చూసి కథను మరింత విస్తరించేలా మూడో భాగం కూడా తెరకెక్కించే ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ప్రస్తుతం "ధురంధర్ 3"కు సంబంధించిన స్క్రిప్ట్ డెవలప్‌మెంట్ దశలో ఉందని తెలుస్తోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. "ధురంధర్ 2" బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధిస్తే మాత్రం మూడో భాగాన్ని కూడా భారీ స్థాయిలో తెరకెక్కించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక్ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్, సోషల్ మీడియా ట్రెండ్‌లు చూస్తుంటే "ధురంధర్ 2"కు మంచి ఓపెనింగ్స్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే "ధురంధర్" ఫ్రాంచైజ్ మరింత పెద్ద సిరీస్‌గా మారే అవకాశం కూడా ఉంది. మరి ఈ భారీ అంచనాల మధ్య విడుదల కానున్న "ధురంధర్ 2" ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుంది, నిజంగానే "ధురంధర్ 3" కూడా వస్తుందా లేదా అనేది చూడాలి.

# కథపై సస్పెన్స్ వీడేనా?



రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా షూటింగ్‌ను పూర్తి చేశారు. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాపై ఇప్పటికే కావాల్సినంత హైప్ క్రియేట్ అయింది. పాటలు మొదలు ప్రచార చిత్రాలు సోషల్‌మీడియాలో ట్రెండ్‌ని సృష్టించాయి. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రామ్‌చరణ్ అన్ని ఆటల్లో ప్రవేశం కలిగిన ఆటకూలీ పాత్రలో కనిపించనున్నారు. ఏప్రిల్ 30న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్నది. ఓ వైపు 'పెద్ది' ప్రీరిలీజ్ మానియా కొనసాగుతుండగానే.. మరోవైపు సుకుమార్ దర్శకత్వంలో రామ్‌చరణ్ చేయనున్న తదుపరి సినిమా అప్‌డేట్ గురించి అభిమానులు ఎదురుచూస్తున్నారు. సుకుమార్‌రామ్‌చరణ్ కాంబోలో 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ రావడంతో తాజా ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి పెరిగిపోయింది. తాజా సమాచారం ప్రకారం రామ్‌చరణ్ పుట్టినరోజైన ఈ నెల 27న ఈ సినిమా తాలూకు బిగ్ అప్‌డేట్ వెలువడనుందట. సినిమా కాన్సెప్ట్‌తో పాటు ప్రీలుక్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని తెలిసింది. ఈ సినిమా కోసం దర్శకుడు సుకుమార్ క్లాస్, మాస్ జోనర్‌లో రెండు స్క్రిప్ట్‌లు సిద్ధం చేశారని ఫిల్‌మ్‌నగర్ టాక్. మరి వీటిలో ఆయన దేనిని ఎంచుకుంటారన్నది ఆసక్తిని రేకెత్తిస్తున్నది. మొత్తానికి రామ్‌చరణ్ బర్త్‌డే రోజున ఈ క్రేజీ ప్రాజెక్ట్ బిగ్ అప్‌డేట్ ఖాయమని అంటున్నారు.



# మెలిమి బంగారు ముద్దుగుమ్మ..

టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ డిమాండ్ ఉన్న హీరోయిన్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు ఆమెదే. తెలుగులో తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. వరుస హిట్లతో ఏకంగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది. పవన్ కళ్యాణ్, మహేష్ బాబు, రవితేజ వంటి స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫోటోస్ చూస్తుంటే కుర్రాళ్లకు మతిపోగొట్టేస్తుంది. అచ్చమైన తెలుగింటి ఆడపడుచులా మెరిసిపోతుంది. మరింత రెట్టింపు అందంతో కనిపిస్తూ అభిమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది ఈ వయ్యారి. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ శ్రీలీల. ఆమె లుక్ రాయల్ గా కనిపిస్తుంది. మ్యాచింగ్ బ్లౌజ్, ఆమె కట్టుకున్న చాలా హుందగా ఉంది. ఫోటోల్లో ఆమె చిరునవ్వు, నిండుదనానికి ఫిదా అవుతున్నారు నెటిజన్స్. అలాగే ఆమె ధరించిన నగలు సైతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేవలం నగలు పెట్టుకోవడమే కాకుండా మన పూర్వీకుల కాలం నాటి సంప్రదాయ డిజైన్లను ఆమె ఎంచుకోవడం విశేషం. ప్రస్తుతం ఇన్ స్టాలో శ్రీలీల షేర్ చేసిన ఫోటోస్ క్షణాల్లోనే వైరలయ్యాయి. అందులో కళ్లతో పలికించిన హావభావాలు నెటిజన్లను మంత్రముగ్దులను చేస్తున్నాయి.

# అల్లు శిరీష్ దంపతులను ఆశీర్వదించిన చంద్రబాబు..



అగ్ర నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, హీరో అల్లు శిరీష్ ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. తన ప్రేయసి నయనిక రెడ్డితో కలిసి ఆయన కొత్త జీవితాన్ని ప్రారంభించారు. మార్చి 6న హైదరాబాద్‌లో జరిగిన ఈ వివాహ వేడుక ఘనంగా జరిగింది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే వివాహానికి హాజరు కాలేకపోయిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం అల్లు అరవింద్ నివాసానికి వెళ్లి కొత్త జంటను ఆశీర్వదించారు. అల్లు శిరీష్ - నయనికలకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు కుటుంబ సభ్యులు చంద్రబాబును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం కొద్దిసేపు పరస్పరం మాట్లాడుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీగా ఉండటంతో పెళ్లికి హాజరుకాలేకపోయానని చంద్రబాబు చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం అల్లు కుటుంబంతో కలిసి తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు శనివారం సాయంత్రం చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ ధోతీ వేడుక కూడా జరిగింది. నారా లోకేష్ - బ్రాహ్మణి కుమారుడు దేవాన్ష్ ఈ నెల 21న 12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ ఏట అడుగుపెట్టనున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో సంప్రదాయబద్ధంగా ధోతీ ఫంక్షన్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ - వసుంధర దంపతులు, వారి కుమారుడు మోక్షజ్ఞ తేజ, కుమార్తె తేజస్విని హాజరయ్యారు. నారా - నందమూరి కుటుంబ సభ్యులు, దగ్గరి బంధువులు, సన్నిహితుల మధ్య ఈ వేడుక సాదాసీదాగా జరిగింది. బాలకృష్ణ - వసుంధర దేవాన్ష్‌కు కొత్త బట్టలు అందజేసి ఆశీర్వదించారు. ఇక ఈ కార్యక్రమంలో మోక్షజ్ఞ తేజ కనిపించడంతో నందమూరి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అతని లుక్ చూసి త్వరలోనే హీరోగా వెండితెరకు పరిచయం కావాల్సిన సమయం ఆసన్నమైందని కామెంట్లు చేస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో బాలకృష్ణ - మోక్షజ్ఞ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కనుందన్న వార్తలు ఇప్పటికే వినిపిస్తున్నాయి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**